JSC-5-TE

# క్రీస్తు న్యాయ సింహాసనం ఎదుట మనం పొందగలిగే లేక పోగొట్టుకునే బహుమానములు. కార్యక్రమం -5.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** __:మనమందరం క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ప్రత్యేక్షం కావలెయునని బైబిలు గ్రంథం క్రైస్తవులకు చెబుతున్నది. ఐతే ఈ తీర్పు వలన ప్రయోజనమేమిటి? యేసు మన పాపములకు పూర్తి పరిహారం చెల్లించాడని బైబిలులో వ్రాయబడి ఉన్నది కదా?

అలాగైతే, ఎందుకు క్రైస్తవుల కింకను తీర్పు జరుగుతున్నది? ఈ న్యాయ తీర్పుకు రక్షణకు ఎలాంటి సంబంధం లేదు. రక్షణ దేవుడు మనకిచ్చే ఉచిత వరం. మనం క్రీస్తును అంగీకరించిన వెంటనే రక్షణ మనకు లభిస్తుంది.

క్రీస్తు మనల్ని రక్షించిన తరువాత మనం ఎలా జీవించామనే అంశాన్ని ఈ న్యాయ పీఠం పరిశీలిస్తుంది. క్రీస్తు కొరకు మనం చేసిన పనులన్నీ ఇక్కడ క్షుణ్ణంగా పరిశీలించబడును.

మంచిపైననూ, చెడ్డపైననూ దేహమోతో జరిగించినవాటి ఫలమును ప్రతివాడు పొందునట్లును మనమందరమూ క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ప్రత్యేక్షం కావలయునని బైబిలు చెబుతున్నది.

క్రీస్తు కొరకు చేసిన మంచి పనులకై ప్రతి ఫలం పొందటాన్ని మనం అర్థం చేసుకోగలం. ఐతే చేడుపనులకు కూడా మనం ప్రతి ఫలాన్ని పొందుతామని బైబిలు చెప్పడంలో అర్థం ఏమిటి? అవిశ్వాసులైన క్రైస్తవులు, విశ్వాసులైన క్రైస్తవులు పొందేటంత ఫలితాన్ని అందుకోలేరని దీని భావమా?

ఐతే క్రీస్తు న్యాయ పీఠం ఎదుట మనం కన్నీరు కారుస్తామా? పరలోకంలో మన స్థానాన్ని నిత్యకాలానికి నిర్ణయించే బహుమతులను, ఘనతను, ప్రత్యేకతలను పోగొట్టుకుంటామా?

బైబులు ఆధారంగా ఈ ప్రశ్నలకు జావాబుల నివ్వడానికి నేడు మన అతిధిగా, చికాగో, ఇల్లినియసు లోని మూడి సంఘు కాపరియైన డా. ఎర్విస్ లుట్సర్ వచ్చారు. న్యాయ పీఠం వద్ద యేసు క్రీస్తు మిమ్మల్ని పరిశీలించినప్పుడు మీలో దేనిని వెతుకుతాడో ఈ కార్యక్రమంలో తెలుసుకోండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**స్వాగతం. క్రైస్తవులమైన మనమందరం ఒక రోజున క్రీస్తు న్యాయ పీఠం ముందు నిల్చుంటామని బైబిలు చెబుతున్నాది. మనం పరలోకానికి వెళ్తామా లేదా మన పాపాలు క్షమించబడ్డాయా లేదా అనే తీర్పు కాదిది. అవన్నీ మనం క్రీస్తునంగీకరించిన క్షణాన నిర్ణయించబడతాయి. ఈ తీర్పులో క్రీస్తు నన్ను రక్షించినప్పటి నుండి నువ్వెలా జీవించావనే సంగతిని పరిశీలిస్తాడు. ఆయన్ను విశ్వాసంతో సేవించి ఉన్నట్లయితే, నిత్యకాలం నిలిచే ఫలితాల నిస్తానని ఆయన వాగ్దానం చేస్తున్నాడు. నీవు విశ్వాసిగా జీవించి ఉండకున్నట్లైతే, నీ జీవితాన్ని పరిశీలించుకుని, రావాల్సిన ఫలితాల్ని పోగొట్టుకున్నావని తెలుసుకుంటావు. ఈ రోజు ఈ అంశాన్ని పరిశీలిస్తూ, మేము కొన్ని ప్రశ్నలకు జవాబులను ఇవ్వబోతున్నాము. జీవితంలో అధిక భాగం అవిశ్వాసిగా జీవించి చివరిలో క్రీస్తును అంగీకరిస్తే ఏమౌతుంది? ఒక వేల మీరిలాంటి పరిస్థితిలో ఉన్నారేమో, క్రీస్తు కోసం జీవించేందుకు మీకు కొన్నేళ్ళు, లేక కొన్ని నెలలే ఉన్నాయేమో, క్రీస్తు వద్ద గొప్ప ప్రతి ఫలాన్ని పొందే అవకాశం మీకున్నదా? నేటి మన అతిధి చికాగో లోని మూడి చర్చిలో సీనియరు పాస్టరు డా. ఎర్విస్ లుట్జార్ ఈ ప్రశ్నలకు జవాబుల నిస్తున్నాడు.

**డా. ఎర్విస్ లట్జేర్. :** చూడండి జాన్ , ఒక ఉపమానం నాకు అర్థం కాకుండా ఉండేది. బాల్యంలో దీన్ని చదివినప్పుడు ఇది చాలా గందరగోళంగా ఉన్నదని చేబుతుండేవాడిని. మత్తయి 20 లోని ఈ కథ ఫలితాలకు సంబందించినది. ఆ సమయంలో, పేతురు, అన్నిటినీ వదులుకున్న మా సంగతి ఏమిటని యేసు క్రీస్తును

అడిగాడు. నా నిమిత్తము, అన్నదమ్ములను, అక్కచెల్లెండ్రను, తల్లిని, తండ్రిని, పిల్లలను, భూములను, ఇండ్లను విడిచిపెట్టిన ప్రతివాడు నూరు రెట్లు పొందునని యేసు క్రీస్తు అతడికి జవాబు చెప్పాడు.

దేవుడు ఉదారుడని ఈ వచనం గుర్తుచేస్తున్నది కదా. మనం ఆశించినంత కంటే అధికంగా, మన అర్హతకు మించినంత కంటే అధికంగా ఆయన తప్పక దయచేస్తాడు మనం ఆయన పిల్లలం గనుక మనల్ని ప్రేమించి ఆయన ఈ పని చేస్తున్నాడు.

యేసు క్రీస్తు చెప్పిన ఒక ఉపమాన కథను వివరిస్తున్నాను. పరలోక రాజ్యం తన ద్రాక్ష్య తోటలో పనివారిని పెట్టు కొనుటకు ప్రద్దున బయలుదేరిన యజమానుని పోలియున్నది.

పనికోరకు కొందరు వీధిలో కాచుకుని ఉన్నారని గ్రహించండి. ఉదయాన్నే ఆరుగంటలకు, ఒక దేనారం చొప్పున వారితో ఒడంబడిక చేసుకుని, తన ద్రాక్ష్య తోటలో పనిచేసేందుకు యజమాని వారిని పంపించాడు. అతడు, మరల తొమ్మిది గంటలకు పనివారి కోసం వెళ్ళాడు. తర్వాత మధ్యాహ్నం, మరల మూడింటికి, మరల సాయంత్రం ఐదు గంటలకు వెళ్ళాడు. ఆరింటికి వారు పనిని ఆపాలి, "మీకు తోచినంత ఇవ్వమని" చెప్పి ఐదింటికి వచ్చిన వారు ద్రాక్ష తోటలోకి వెళ్లి పని ప్రారంభించారు.

సాయంత్రం ఆరుగంటల తర్వాత అందరికీ జీత మివ్వాలి ద్రాక్ష తోట యజమాని చివర వచ్చిన వారిని తీసుకురండి, వారికి మొదట జీతమిస్తాను అన్నాడు. వారు వరుసలో నిల్చుని ఒక గంట పనికి, ఒక రోజు కూలి ఒక దీనారం చొప్పున తీసుకున్నారని బైబిలు చెబుతున్నది.

ఆ పనివాడు పరుగున ఇంటికి వెళ్లి తన భార్యతో మియా మ్యాల్ ఆ ద్రాక్ష తోట యజమాని ఎంత ఉదారుడో నీవు ఊహించుకోలేవు. ఒక గంట పనికి ఒక దినం కూలి ఇచ్చాడు. ఈ రాత్రికి మనం మాంసం తిందామన్నాడు. ఈ దృశ్యాన్ని ఊహించుకోగలం.

ఐతే, ఉదయాన్నే పని ప్రారంభించిన వారు కూలిని తీసుకునే సమయం వచ్చినప్పుడు, ఎంతో ఆనందంగా ఉన్నారు. ఎందుకంటే, యజమాని ఒక గంట పనికి ఒక రోజు కూలి ఇస్తే మనకెంత ఇస్తాడో కదా? పన్నెండు దేనారాలు ఇస్తాడేమో అనుకుంటున్నారు. ఐతే, ఉదయాన్నే పనిలోకి దిగిన వారు తమకు ఎక్కువ కూలి దొరుకుతుందని అనుకున్నారు కాని, వారికి కూడా ఒక్కదేనారమే లభించింది. ఆ కూలిని పుచ్చుకున్న తరువాత, సంఘములో బిసినెస్ మీట్ జరిగిన తరువాత ఏమి జరుగుతుందో అక్కడ అదే జరిగింది. వారు ఇంటి యజమానుని మీద సనుగుకున్నారు. “చివర వచ్చిన వారు ఒక్క గంట మాత్రమే పని చేసినా, పగలంతా కష్టపడి, ఎండ బాధను సహించిన మాతో సమానం చేశావని” వారన్నారు.

ఐతే ఇంటి యజమాని, వారితో చెప్పాడు, “స్నేహితుడా! నేను అన్యాయం చేయలేదు. నీవు ఒక దేనారానికే ఒప్పుకున్నావు. నీ సొమ్ము నీవు తీసుకొని పొమ్ము. నీకిచ్చినట్టే కడపటి వానికిచ్చుట నాకిష్టమైనది. నాకిష్టము వచ్చినట్లుగా నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కదా? నా మంచి తనము చూచి నీకు కడుపు మంటగా ఉన్నదా?” అంటున్నాడు. కడపటి వారు మొదటి వారగుదురు.

జాన్, ఈ ఉపమాన కథలోంచి మనం ఏం నేర్చుకోవాలి? దీన్ని ఎలా వివరించాలి? మనం చర్చిస్తున్న సమస్యతో దీనికి సంబంధం ఉన్నదని అనుకుంటున్నాను. ఆలస్యంగా దేవుని రాజ్యంలోకి వచ్చిన వారి సంగతి ఏమిటి? రోగిగా ఆస్పత్రిలో ఉన్న ఒకర్ని నేను రక్షణలోకి నడిపించాను. మూడు వారాల తర్వాత అతడు మరణించాడు. అతడికి యేసు క్రీస్తు ప్రతిఫలాన్నిస్తాడా? అంతే కాక, ఈ కథను ఉదాహరణగా చూపిస్తూ, అందరికీ ఒకేరకమైన ప్రతిఫలం లభిస్తుందని కొందరు చెబుతున్నారు. ఐతే ఇది సరైన వివరణగా ఉండడానికి వీలు లేదు. ఎందుకంటే ఇదే అంశాన్ని భోదిస్తూ యేసు క్రీస్తు, “నా నిమిత్తం తల్లి తండ్రులను, భూముల్ని, ఇండ్లను విడిచి పెట్టిన వాడు నూరు రెట్లు ప్రతిఫలం పొందుతాడని” చెప్పాడు. కనుక ఈ కథకు అర్ధం అది కాదు.

ఇక్కడ దేనారం రక్షణకు సూచనగా లేదు. వారు ఎలాంటి వైఖరితో పనిచేసారనేదే ఈ ఉపమాన కథలో ముఖ్యమైన అంశం. రోజుకు ఒక దేనారం చొప్పున పనివారితో ఒడబడిన వారిని యజమాని పనికి పంపించాడని రెండవ వచనమం చెబుతున్న సంగతి గమనించండి. దీని అర్ధమేమిటో తెలుసా? అక్కడ కొన్ని బేరసారాలు కొనసాగాయి. మాకు రోజుకు ఎంత జీతమని ముందే చెబితే కాని ద్రాక్ష తోటలోనికి అడుగు పెట్టమని వారన్నారేమో. ఐతే మిగతా వారు "మాకు పనినిస్తున్నందుకు కృతజ్ఞతలు. న్యాయమైన కూలిసే మీరు మాకిస్తారని నమ్ముతున్నాము" అన్నారు. వారికి అతడు ఉదారంగా ఫలితాన్నిచ్చాడు.

ఇక్కడ రెండు సంగతుల్ని మీకు చెబుతున్నాను మొదటిది. నిబంధనలు లేకుండా మనం ప్రభువును సేవించాలి. అనగా, మనం దేవునితో బేరాలాడకూడదు. "చూడు ప్రభువా, ఒక మాట చెబుతున్నాను నా వ్యాపారాన్ని దీవిస్తే పదిమంది మిశానరీలను సపోర్ట్ చేస్తాను అనకూడదు. ఉదారతతో సంతోషంతో వారికి సహాయ పడుతూ, దేవుడు మనకేమివ్వదలచాడో ఆయన్నే నిర్ణయించుకోనిద్దాం". అప్పుడాయన ఉదారంగా దయచేస్తాడు.

సువార్త నేలా బోధించాలో నేర్పించే మా టీచర్ ఒకాయన తన కుమారుడు ఆవరణలో గడ్డిని మిషన్ తో కత్తిరించి వచ్చి, "గడ్డిని కత్తిరించానని" చెప్పాడు అన్నారు. అనగా, ఆ పనికి డబ్బు లివ్వమని అడుగుతున్నాడు. ఎంత ఇవ్వాలని మా టీచర్ అతడినడిగాడు. ఐతే, కుర్రాడు జవాబు చెప్పడం లేదు. ఎంత ఇస్తే సరిపోతుందని తండ్రి మళ్ళీ కుమారుడిని అడిగాడు. చివరిగా ఏదో ఒక మొత్తాన్ని చెప్పమన్నాడు. ఆ కుర్రాడు, "నువ్వు ఉదారుడవు గనుక, ఎంతివ్వాలో నువ్వే నిర్ణయించుకో, నేననుకున్నత కంటే ఎక్కువే ఇస్తావన్నాడు". దేవుడిలాగే ఉంటాడు. ఆయననే నిర్ణయించుకో నివ్వు. ఆయన ఉదారత చూపిస్తాడు.

దీన్లో, రెండవ పాఠం ఉన్నది. విశ్వాసం విషయంలో మనం ఎలాంటి నిబంధనలు లేకుండా పూర్తి విధేయతతో, అసూయ లేకుండా సేవించాలి. నిమిషం క్రితం చదివిన వాక్యం గుర్తున్నదా? నా సొంత సొమ్ముతో నాకష్టము వచ్చినట్లు చేయుట న్యాయము కదా? వారికి ఎక్కువ ఇవ్వడంతో నీకు అసూయ కలిగిందా? రైరి స్టడీ బైబిలుకు వ్యాఖ్యానం వ్రాసిన డా. రైరి అమెరికను ఎయిర్ లైన్స్ విమానంలో ప్రయాణిస్తుండగా, సెకండ్ క్లాస్ లో ప్రయాణిస్తున్న కొందరిని, ఫస్ట్ క్లాసుకు మార్చి అక్కడ ప్రయానించమన్నారు కాని, ఇతన్ని మాత్రం మార్చలేదు. ఇతనికి కోపం వచ్చింది. అప్పుడీ ఉపమాన కథను గుర్తుచేసుకుని ఇలా తలంచాడు, "ఇతరులకు ఉదారత చూపించారని నీకు అసూయగా ఉన్నదా? తన ప్రయానికులతో అమెరికను ఎయిర్ లైన్స్ ఇష్టం వచ్చినట్లుగా చేయకూడదా? అది సెకండ్ క్లాస్ ప్రయానికున్ని ఫస్ట్ క్లాస్లో కూర్చో పెడితే ఆపనిలో తప్పేమిటి? అమెరికను ఎయిర్ లైన్స్ ఉదారత వలన నీకు అసూయగా ఉన్నదా?".

దేవుడు మనపట్ల ఇలాగే వ్యవహరిస్తాడు. దేవుడు కొన్ని సార్లు చాలా మందిని ఊరికే దీవిస్తాడని, వారి అర్హతకు మించినంతగా ఆశీర్వదిస్తాడనే సంగతిని మీరు ఎప్పుడైనా గమినించారా? ఈ మాటకు నాకు నవ్వొస్తున్నది. ఎందుకంటే మనలో ఎవ్వరూ దేవుడిచ్చే ఆశీర్వాదాలకు అర్హులు కారు. అందరం తక్కువ జీతం పుచ్చుకోవలసిన సేవకులమే. ఐతే మనం ప్రత్యేక ఆశీర్వాదాలను పొందిన వారిపై అసూయ పడకుండా, విధేయతతో సేవిస్తే తోట యజమాని ఎంతో సంతోషిస్తాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**సరే, ఎర్విన్ చెప్పిన విషయాలను విన్నాం. మీకొక ప్రశ్న నిబంధన లేకుండా దేవుని సేవిస్తున్నారా? లేక ప్రభువుతో నేడు బేరాలడుతున్నారా? అంతే కాక, దేవుడు ఇతరుల్ని ఆశీర్వదించే పద్ధతిని బట్టి అసూయపడకుండా, విదేయతతో ఆయనను సేవిస్తున్నారా? అలా జీవిస్తే దేవుడు ఎంతగానో సంతోషిస్తాడు. ఇప్పుడు మొదటి ప్రశ్నను గమనిద్దాం. ఆసుపత్రిలో రోగిగా ఉన్న వ్యక్తి మరణానికి కొద్ది వారాల

ముందు క్రీస్తును అంగీకరించి మరణిస్తే ఏమౌతుంది? క్రీస్తు కొరకు పూర్తి జీవితం జీవించే అవకాశం లేకుండా యవ్వనంలోనే చనిపోతున్న యువకుని సంగతేమిటి? అతడు ఇప్పుడు కూడా దేవుని వద్దనుండి అధిక ఫలితాన్ని పొందగలడా? కొద్ది కాలమే జీవించిన అతడికి శిక్ష ఉంటుందా? దీని తర్వాత వినబోయే అంశం చాలా ముఖ్యమైనది కనుక జాగ్రత్తగా వినండి.

డా. ఎర్విన్ లట్జర్. : మనకు ఇవ్వబడిన జీతం కృప అని గ్రహించండి. ఇది బాధ్యతపై చట్టంపై ఆధారపడదు. సాయంత్రం వచ్చిన పనివారు దేవుని కృపను బట్టి ఒక గంట పని చేసి ఒక పూర్తి రోజు జీవాన్ని అందుకోగాలిగారు. దీనిలోని అర్థాన్ని గ్రహిస్తున్నారా? దేవుడు మన అర్హతకు మించి ఉదారంగా ఇస్తున్నాడు. క్రీస్తును అంగీకరించిన కొద్ది వారాల తర్వాత మరణించిన ఆసుపత్రిలోని రోగి సంగతి ఏమిటి? క్రీస్తును సేవించిన ఆ రోగి – రోగిగా ఉన్నప్పటికి, తన వద్దకు వచ్చిన వారిని అతడు క్రీస్తును గురించి సాక్ష్య మిచ్చాడని నేననుకుంటున్నాను. తానెన్నడూ అనుకోనంత అధికంగా అతడికి ప్రతిఫలమివ్వబోతున్నాడు.

యవ్వన ప్రాయయములోనే చనిపోయిన క్రీస్తును విశ్వసించిన యువకుని సంగతేమిటి? పదిహేనేళ్ళ నా బందువు కారు వెనుక సీట్లో కూర్చుని లేఖనములను కంటత పెడుతూ ఆక్సిడెంట్ లో చనిపోయాడు. అతడి సంగతేమిటి? ఫలితాన్ని జీతంగా భావిస్తే, అతడికి ఎక్కువ ఫలితాల్ని సంపాదించుకునే అవకాశం లేదు. ఐతే, దేవుడు ఇలా లెక్కించడు. దేవుడు అతడికిచ్చిన సమయంలో అతడు విశ్వాసంగానే ఉన్నాడు. ఇదే ముఖ్యమైన అంశమని నేను తలుస్తున్నాను. సదా గుర్తించుకోండి. దేవుడు తన ఔదార్యంతో తనను ప్రేమించే వారికి ఫలితాల నిస్తాడు. దీనిలోని ముఖ్యాంశం ఇదే.

జాస్, తన భార్యను, కుమారుణ్ణి ప్రేమించిన వ్యక్తి కథ నాకు ఎంతో ఇష్టమైనది. ఆ భార్య, పిల్లాడి తల్లి చనిపోయింది. చిన్న పిల్లవాణ్ణి పెంచడానికి పెంచడానికి తనకొక సహాయం కావాలని అనుకున్నాడు. కనుక ఒక

దాదిని నియమించి ఈ బాలుణ్ణి పెంచుతున్నాడు. ఆమె పెంచింది. సొంత కుమారుణ్ణి ప్రేమించినట్టు ఈ బాలుణ్ణి ప్రేమించింది. తండ్రి మరణించాడు కొడుకు మరణించాడు. ఆ ధనికుని వస్తువులను వేలంలో పెట్టగా ఆమె వాటిని కొనలేక పోయినా ఆ వేలానికి వెళ్లి చూస్తున్నది. ఆ బాలుని ఫోటోను మాత్రం కొనాలనుకున్నది, ఎందుకంటే, ఆ తండ్రి వీలునామాను వ్రాయలేదు. అందుకే ఎక్కువ వెలకు వస్తువులను వేలంలో అమ్మాలనుకున్నారు. ఆమె బాలుని ఫోటోను కొద్ది సెంటులకు కొన్నది. ఎవ్వరూ అడగలేదు. ఇంటికి వెళ్లి ఫోటోను ఊడదీయగా దానిలోంచి ఒక కాగితం బైట పడింది. "ఈ నా కుమారుని ప్రేమించి, అతడి ఫోటోను కొనుక్కున్న వారికి నా ఆస్తులన్నీ చెందుతాయనే" వీలునామా అది.

దేవుడు తన కుమారుణ్ణి ప్రేమిస్తున్నాడు. మనమాయన కుమారుణ్ణి ప్రేమిస్తే సమస్తాన్ని అనుగ్రహిస్తాడు. "సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుదీయనివాడు. ఆయనతో పాటు సమస్తాన్ని ఎందుకు అనుగ్రహించాడు". క్రీస్తు కోసం మనం చేసిన ప్రతి పనీ గుర్తించబడి లెక్కించబడుతుందని తెలుసుకోండి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:ఈ కార్యక్రమంను చూస్తున్న మీలో కొందరు మాకు మరణాంతక వ్యాధి వచ్చిందనే వార్తను డాక్టరు నోట విన్నారేమో, మీరు కొద్ది కాలం మాత్రమే బ్రతుకుతారని మీలో కొందరికి చెప్పారేమో. కొందరికి తేదీ చెప్పక పోయినా మరణం దగ్గరలో ఉన్నదని తెలుసు. మిమ్మల్ని మేము ఈ రోజు ఎలా ప్రోత్సహించాలి? మీ జీవితకాలం ఎంత తక్కువగా ఉన్నా, ఎంత ఎక్కువగా ఉన్నా, క్రీస్తు న్యాయ పీఠానికి సిద్ధపడే అవకాశం ఇంకా మీకున్నదా? ఉన్నదనేదే జవాబు. ఔనని ఎందుకు జవాబిస్తున్నామంటే ముఖ్యంగా దేవుడు కృపా మయుడు ప్రేమా మయుడు. మనం ఆయనను కొద్దికాలమే సేవించినా దానికి ప్రతిఫలమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు. డా. లుట్జార్ తర్వాత ఏం చేస్తున్నాడో వినండి.

**డా. ఎర్విన్ లట్జేర్. :** మీరు ఈ రోజు ఈ కార్యక్రమంను చూస్తున్నట్లయితే మీ జీవిత కాలం ఎంత తక్కువగా ఉన్నా, ఎక్కువగా ఉన్నా, క్రీస్తు న్యాయ పీఠానికి సిద్ధపడేందుకు మీకు అవకాశమున్నదని గ్రహించండి. మరణ వ్యాధితో ఉన్న కొందరితో మాట్లాడుతున్నామో. రెండు సంగతులు – మొదటిగా – మేరు చేసిన పాపాలను దేవుని ఎదుట ఒప్పుకోవడం, ఇతరులతో సమాధాన పడటం – అనే అంశాలను పూర్తిచేసారా లేదా అనేది పరీక్షించుకోండి. మనల్ని మనం పరీక్షించుకుంటే ఇతరులకు తీర్పు తీర్చం అనే పోలు మాటలని గుర్తుచేసుకోండి.

రెండవది. యేసు కొరకే జీవితం గడపడం. ఉపమాన కథలో వాలే దేవుడు ఉదారుదని మీరు కూడా తెలుసుకుంటారు. మీరు ఆశించినంత అధికంగా ఆయన దయచేస్తాడు. మీరు ఇతరులకు సహాయపడలేని స్థితిలో ఉండవచ్చు. మీరు ఆసుపత్రిలో రోగిగా పడుకుని ఉండవచ్చు. లేక అవిటి వారుగా ఉండవచ్చు. మనం మాట్లాడుతున్న పనుల్ని మీరు చెయ్యలేరు ఆయన్ను ప్రేమించగలరు కదా? దేవుడు మీ హృదయాలను చూస్తాడు. మీ ఆలోచనల్ని గ్రహిస్తాడు. మీరు ప్రభువును ఆరాధిస్తూ ఆయనను నిరంతరం సేవించ గలుగుతారు. మీకు తప్పక ఫలితమున్నదని లేఖనం చెబుతున్నది.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**ఐతే, యేసు క్రీస్తు న్యాయ సింహాసనం ముందు మనం నిల్చోవడం గురించిన బైబిలు వచనాల్ని పరిశీలించిన తరువాత, మారుమనస్సు పొందడానికి ముందు నేను చేసిన సత్కార్యాలకు నాకు ఏదైనా ప్రతిఫలం దొరుకుతుందా అను మనలో కొందరు అడుగుతున్నారు. వినండి:

**డా. ఎర్విన్ లట్జేర్. :** చూడండి, మీరు క్రైస్తవులుకాకుంటే, చెడ్డవానిగా ఉండటం కంటే మంచివానిగా ఉండటం మేలని చెబుతున్నాను. నిజంగా, నేరస్తుల ఇంటిప్రక్కన ఉండటం కంటే, ప్రేమగల దయగల వారి

ఇంటి ప్రక్కన నివసించడం మనకెంతో మేలు. ఐతే మరొక సంగతి గ్రహించాలి దేవుని న్యాయ పీఠం ముందు నిల్చుని పరలోకంలోనికి ప్రవేశించే సంగతికి వస్తే, మంచి వానికి, చెడ్డ వానికి కూడా ఒకేరకమైన ఫలితం లభిస్తుంది. ఎందుకు? ఎందుకంటే వీళ్ళిద్దరిలో దేవుడాశించేటంత మంచితనం లేదు. నీవు దేవునిలా ఉండాలి. క్రీస్తు నీతిని నువ్వు అందుకున్నప్పుడు ఆయన మాత్రమే నిన్ను అలా మార్చగలడు. కనుక ఒక సంగతి గ్రహించాలి. ఆయన్ను రక్షకునిగా అంగీకరించకపోతే నువ్వు ఉన్నపళంగా లోనికొస్తావు. చార్లోట్టే ఎలిఒట్ట గీతం, "ప్రభువా! నేను ఉన్న పాటున వస్తున్నాను. నీవు నా కోసమే రక్తం చిందించి నీవద్దకు రమ్మని పిలుస్తున్నావు. గోర్రెపిల్లా! వస్తున్నా" అంటున్నది. ఆధారాల్ని తప్ప దేన్నీ మనం బల్ల వద్దకు తీసుకు రాము. దేవుడు కృపను దయచేస్తాడు క్రీస్తు వద్దకు వచ్చిన తరువాత, బిడ్డలతో వ్యవహరించినట్లు దేవుడు మనతో వ్యవహరిస్తాడు. క్రమ శిక్షణలో పెడతాడు. దేవుని రాజ్యంలో మనకు లభించబోయే ఫలితాల్ని తెలుసుకునేందుకు ఇది ఒక పరీక్ష.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ఫలితాల్ని పొందటానికి మనం చేయవలసిన పనులను గురించి చర్చించుకుంటున్నాము. క్రీస్తు విశ్వాసిగా జీవించినపుడు మనకు లభించబోయే ఫలితాలలో ఒకటి క్రీస్తుతో కలిసి పరిపాలించే సదవకాశం దీని వివరాలేమిటి? ఈ అంశం బైబిల్లో ఎక్కడుంది? డా. లుట్జార్ వివరిస్తారు.

**డా. ఎర్విన్ లట్జేర్. :** చూడండి, జాన్, క్రీస్తు మనకు తనతో పాటు పరిపాలించేందుకు అనుమతి నిస్తాడని ఊహించుకో లేక పోతున్నాను. ఐతే ప్రకటన గ్రంథంలో, నేను జయించి నా తాడ్రితో కూడా ఆయన సింహాసనంపై కూర్చున్న ప్రకారం జయించు వానిని నాతో నా సింహాసనంపై కూర్చుండ నిస్తానని చెప్పాడు. మనం దేవుని సింహాసనంపై కూర్చుంటాం. మనం దానికి అర్హులమా? కానే కాదు. మనలో దైవాంశ ఉన్నదా? లేదు. అనగా దేవుడు తన కృపతో మనల్ని హెచ్చించి, దేవదూతల కంటే పై స్థానాన్ని మనకివ్వదలిచాడన్నమాట. సాతాను

మనపై కోపగించడంతో ఆశ్చర్యం లేదు. సాతాను పతనానికి ముందున్న స్థానం కంటే పైన మనముంటాం. క్రీస్తుకు సోదరులుగా దేవదూతలుండ లేరు. దేవదూతలు, దేవుని వారసులుగా, క్రీస్తుతోటి వారసులుగా ఉండరు. సరే మనం ఫలితాల్ని గురించి మాట్లాడుతున్నాం. ఏమిటీ ఫలితాలు? మొదటిది, ప్రత్యేక అవకాశాలు.

వచనాలన్నిటినీ చూసేందుకు సమయం లేదు. ఐతే ఈ ప్రత్యేక అవకాశాల్ని గురించి పలుమార్లు చెప్పబడిన ప్రకటన గంథంలోని మొదటి కొన్ని అధ్యాయాలను చదివి చూడండి. "జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవ వృక్ష ఫలములను భుజింప నిత్తును". "జయించువానికి దేశాములపైన గొప్ప అధికారము నిత్తును". ఇంకా ఎన్నో వచనాలు. ఐతే క్రైస్తవులందరూ తప్పక విజయాన్ని పొందుతారని కొందరు తలుస్తున్నారు. నేనలా తలంచను. "జయించు వానికి" అంటూ ఈ వచనాలు ప్రత్యేకంగా చెప్పడం గమనించండి. ఈ రోజు, విజయాన్ని సాధించే వారితో మాట్లాడుతున్నాను. విజయాన్ని సాధించని క్రైస్తవులతో కూడా నేను మాట్లాడుతున్నాను.

జయించు వాడనగా ఎవరు? జయించు వాడనగా జీవిత పరిస్థితులకు యేసు క్రీస్తు వాలే స్పందిచే వాడు. ఈ లోకంలోకి గొప్ప శోధనల్లోకి లాగబడిపడిపోకుండా నిలిచేవాడు. ధన వ్యామోహానికి లోబడకుండా ఉండేవాడు. మనలో ఎవ్వరికీ ఈ మాటలు చెప్పే పరిపూర్ణత లేదు గాని, యేసు ప్రభువా! నాకు సాధ్యమైనంత వరకు నిన్ను ప్రేమించి నిన్నే సేవించాలని కోరుకుంటున్నానని దైర్యంగా చెప్పడానికి ఇష్టపడేవాడు. ఇతడే జయించువాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**మనం ప్రభువు కొరకు చేసిన ప్రతి పనికి ప్రతిఫలమున్నదని క్రీస్తు వాగ్దానం చెయ్యడం అద్భుతం కదా? ఐతే తమ సేవకు ఒక కిరీట మివ్వబడుతుందని దాన్ని క్రీస్తు పాదాల ముందు ఉంచుతామని కొందరు క్రైస్తవులు తలుస్తున్నారు. కనుక న్యాయ తీర్పు జరిగిన పది నిమిషాల తర్వాత, వారు

చేసిన మంచీ చెడులు లెక్కలోకి రావనుకుంటున్నారు. పెద్ద ఫలితాలుండవు. ఎక్కువ కాలం నిలువవు. ఇది నిజం కాదు. కారణం ఈయన చెబుతారు. వినండి.

డా. ఎర్విస్ లట్జెర్. : కనుక ప్రతిఫలమనగా ప్రత్యేక గౌరవం ఘనత ఇవి కేవలం పతకాలు కావు. దేవుని ఎదుట మన కిరీటాన్ని సమర్పిస్తాం గనుక, న్యాయ తీర్పులో మనకు ఎలాంటి తీర్పు వచ్చినా పరవాలేదని మనలో కొందరు వాదిస్తున్న సంగతి మీకందరికీ తెలుసు. ఒక సంగతి చెబుతున్నాను. పౌలు కిరీటాన్ని గురించి వ్రాసిన సంగతి నిజమే. ఉదాహరణకు, ఆనంద కిరీటం, మహిమ కిరీటం, నీతి కిరీటాలను గురించి అతడు పత్రికల్లో రాశాడు. నిజానికి, శోధనలను జయించిన వారికి, హతసాక్షులుగా మరణించిన వారికి జీవ కిరీట మివ్వబడుతుందని కూడా రాశాడు.

మనం అనేక కిరీటాల్ని అందుకోగలం. శోధనను జయించడంలో విశ్వాసంగా ఉండగలను. యేసు క్రీస్తు రెండవ రాకడను ఎదురు చూస్తూ నేను నీతి కిరీటాన్ని అందుకోగలను. చూడండీ, వీటన్నిటిని గురించి బైబిలు గ్రంథంలో వ్రాయబడింది. యేసు పాదాల వద్ద ఉంచడానికి మనకు ఒక్క కిరీటం మాత్రమే లభిస్తుందనుకోకూడదు. మేము ఇంతవరకు చెబుతున్న బహుమతులనగా ఈ కిరీటాలు కావు. దేవుని రాజ్యంలో క్రీస్తుతో కలిసి పరిపాలించడమే మనకు లభించే ఘనత. అదెంత గొప్ప విషయమనేది ఆలోచించి చూడండి.

దీన్ని గురించి లోతుగా ఆలోచిస్తే ఈ జీవితం అల్పమైనదని తెలుస్తుంది. నిత్యత్వపు పొడవుతో పోలిస్తే ఇది ఒక వెంట్రుక పొడవు కూడా ఉండదు. భవిష్యత్తులో మీరు వెనుదిరిగి చూసి ఈ రోజు ఏపని చేసి ఉంటే బాగుండేదని మీరు తలంచుకుంటారు? దాన్నిప్పుడే చెయ్యండి. ఇప్పుడే చెయ్యండి దేవునితో మన సంబంధాన్ని

పరలోకంతో మన సంబంధాన్ని మెరుగు పరుచుకుని ఏసుక్రీస్తు ప్రభువును తృప్తి పరచడానికి ఇదే మనకు లభిస్తున్న సదవకాశం.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**